

కేసీఆర్ వేషధారణలో ఉన్న కళాకారుడితో నృత్యం కార్యకర్తలు



మంచిర్యాలలో బైక్‌ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు



లక్షెట్టిపేట : రోడ్‌షోలో ప్రసంగిస్తున్న నడిపల్లి విజిత్‌రావు

# మంచి చేసేవారినే గెలిపించండి

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు
- మంచిర్యాలలో భారీ బైక్‌ర్యాలీ



మంచిర్యాల ఏసీసీ : వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాలలో ర్యాలీలో నృత్యం చేస్తున్న పార్టీ అభిమానులు

మంచిర్యాలటౌన్, నవంబర్ 28 : మంచిర్యాలకు మంచి చేసే నాయకుడెవరో గుర్తించి ఈ ఎన్నికల్లో వారినే గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ తీశారు. ఐబీ నుంచి మొదలైన ర్యాలీ వేంకటేశ్వర టాకీసు, తిరిగి ఐబీ చౌరస్తా, ఓవర్‌బ్రిడ్జి, మెయిన్‌రోడ్, ముఖరాంచౌరస్తా, మార్కెట్‌రోడ్, బస్టాండు, బెల్లంపల్లి చౌరస్తా మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా బైక్‌ర్యాలీకి తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ మంచి మనిషికి ఓటు వేయాలని, అహంకారం, డబ్బు, మదం, వందల కోట్లు బ్యాంకులకు అప్పులున్న వ్యక్తి, పత్తాలాట క్లబ్ నడిపే వ్యక్తులను నమ్మవద్దన్నారు. మనకు పత్తాలాట, గూండాగిరి, రౌడీయిజం వద్దని, మనకు ఐటీ హబ్ కావాలని, ఇంజినీరింగ్ కాలేజీ కావాలని, అభివృద్ధి చేసేవ్యక్తి కావాలని, ఆ దిశగా మంచిర్యాల ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఇప్పుడు జరిగే ధర్మయుద్ధంలో విజయం మనమే సాధించాలని, నీతికి, అవినీతికి, మంచికి చెడుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పునివ్వాలని కోరారు. మంచిర్యాలలో మెడికల్‌కాలేజీ, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత తమదేనన్నారు. పాత మంచిర్యాల నుంచి ఇందారం క్రాస్ వరకు రోడ్డు వెడల్పు, ఐబీ నుంచి శ్రీనివాస గార్డెన్ వరకు రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణంలో బైపాస్‌రోడ్డు, అండర్ బ్రిడ్జి నిర్మాణం, గూడెం, పడ్తన్‌పల్లి లిఫ్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కుటుంబానికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్, పేదలకు సన్న బియ్యం, రూ.400 లకే గ్యాస్ సిలిండర్, రూ.5 వేల పింఛన్, రూ. 16వేలకు రైతు బంధు ఇస్తాం, రూ. 15లక్షల ఆరోగ్యబీమా కల్పించనున్నట్లు తెలిపారు.

**మంచిర్యాల కోసం దివాకర్‌రావునే గెలిపించండి**
**-ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు**



లక్షెట్టిపేట : రోడ్‌షోకు హాజరైన జనం

మంచి మంచిర్యాల కోసం ఎమ్మెల్యే దివాకర్‌రావునే మరోసారి గెలిపించాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు కోరారు. మంచిర్యాలలో బైక్‌ర్యాలీలో పాల్గొన్న ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి దివాకర్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ చైర్మన్లు పెంట రాజయ్య, ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు గాదెసత్యం, సుదమల్ల హరికృష్ణ, తోట తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులున్నారు.

**రౌడీలకు మంచిర్యాలలో స్థానం ఇవ్వద్దు..**

లక్షెట్టిపేట, నవంబర్ 28: మంచిర్యాల నియోజకవర్గంలో రౌడీలకు స్థానం ఇవ్వద్దని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎమ్మెల్యే అభ్యర్థి నడిపల్లి దివాకర్‌రావు తనయుడు నడిపల్లి విజిత్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచార గడువు చివరిరోజు కావడంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు దండేపల్లి నుంచి మంచిర్యాల వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలో ముఖ్య అతిథిగా విజిత్‌రావు పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజల సంతోషమే తన సంతోషంగా భావించే దివాకర్‌రావును గెలిపించాలని కోరారు. పదేళ్లలో మన లక్షెట్టిపేట ప్రాంతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అది బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకరలతో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

**ఐఎంఏ, హోమియో వైద్యులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనం**

మంచిర్యాల ఏసీసీ, నవంబర్ 28 : ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని, అందరికీ అండగా ఉంటానని మంచిర్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల ఐ లైఫ్ హోటల్లో మంచిర్యాల ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్), హోమియో వైద్యులతో ఆత్మీయ సమ్మేళనాన్నీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ భానుప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గతంలో వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దివాకర్‌రావుకు మద్దతుగా ఉంటామని ఎంఐఎం, హోమి యో వైద్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్లు పెంట రాజయ్య, నల్మాస్ కాంతయ్య, ఐఎంఏ అధ్యక్షుడు డా.పూజారి రమణ, హోమియో డాక్టర్స్ అధ్యక్షుడు కే.కిరణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు, మాజీ విశ్వనాథ ఆలయ చైర్మన్ సిరిపురం శ్రీనివాస్, అసోసియేషన్ వైద్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలో ఆలోచించి ఓటు వేయాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు



మాట్లాడుతున్న దివాకర్‌రావు, పక్కన చీఫ్‌విప్ భానుప్రసాదరావు

మంచిర్యాలటౌన్, నవంబర్ 28: మీ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలో, వారి గుణగణాలు ఏంటో, వారి పద్ధతులు, వ్యవహారశైలి ఎంటో ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు ఓటర్లను కోరారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛీఫ్‌విప్ భానుప్రసాదరావుతో కలిసి మాట్లాడారు. మంచిర్యాల ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి తన గెలుపుకోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీ వెంకటేశ్‌నేత, ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు ఎంతగానో కృషిచేశారని, వారందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గెలుపు మనవెంటే ఉన్నదని, ప్రజలంతా మంచిని కోరుకుంటున్నారని, అభివృద్ధిని, సంక్షేమాన్ని కాంక్షిస్తున్నారని, ఈ విషయం నెలరోజుల ఇంటింటి ప్రచారంలో తేటతెల్లమైందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పీఎస్ఆర్‌పై కొత్తగా ఆరోపణలు వచ్చాయని, పలు టీవీల్లో ఇప్పుడే చూశానని, మలేషియాలో కూడా ఆస్తులు కూడబెట్టాడన్నది దాని సారాంశమని చెప్పారు. మలేషియాలో 300 ఎకరాల భూమి, ఇల్లు, కారు ఉన్నట్లు ప్రచారం జరుగుతోందని, ఈ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనలేదని, దీంతో అతను దేశద్రోహానికి పాల్పడినట్లు అవుతుందని తెలిపారు. ఇక్కడి ప్రజలు పత్తాలాటను, కబ్జాలను, గూండాయిజాన్ని కోరుకోవడం లేదని,ప్రశాంతతను కోరుకుంటున్నారని, అందుకే పదేళ్లు ఎంతో విజయవంతంగా రాష్ట్రాన్ని నడిపించిన బీఆర్ఎస్‌ను కోరుకుంటున్నారని అన్నారు. చీఫ్ విప్ భానుప్రసాదరావు మాట్లాడుతూ మంచిర్యాలలో బీఆర్ఎస్ అభ్యర్థి దివాకర్‌రావు గెలుపు ఖాయమైందనీ, ప్రజాదరణను చూసి ఆశ్చర్యపోయానని తెలిపారు. తోటి ఎమ్మెల్యేలు, మంత్రులతో సహా కేసీఆర్ దగ్గర కూడా దివాకర్‌రావుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజలంతా మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం, వర్కింగ్ ప్రసిడెంట్ హరికృష్ణ, ఐసిడిఎస్ మాజీ ఆర్గనైజర్ అత్తిసరోజ, మహిళా అధ్యక్షురాలు గరిగంటి సరోజ, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన కౌటం లక్ష్మి, భర్త: రాములు, వయస్సు: 72 సం||లు, వృత్తి: గృహిణి, ని|| ఇ.నెం. 52-75, దీపక్ నగర్, మందమర్రి, మం|| మందమర్రి, జిల్లా: మంచిర్యాల, ఆదేశానుసారంతో తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఇంటి నివాస స్థలం సర్వే నం. 53 క్యాతనపల్లి గ్రామం, క్యాతనపల్లి మున్సిపాలిటి, మందమర్రి మండలం, మంచిర్యాల జిల్లా, స్థల విస్తీర్ణం: 168.05 చ||గ||ల ప్లాటుకు యజమాని మరియు అనుభవదారు ఇట్టి ప్లాటును నా క్లయింట్ విక్రయ దస్తావేజు నం. 4226/2018, తేది. 17-04-2018 ద్వారా తోట ప్రమోద్ గార్ల నుండి కొనుగోలు చేసియున్నారు. ఇట్టి ఆస్తి లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నం. 983/2018, తేది. 29-01-2018 సబ్ రిజిస్ట్రార్ మంచిర్యాల, ఇట్టి దస్తావేజు తేది. 25-07-2023 రోజున నా క్లయింట్ చేతిలో పోయినది. ఇట్టి విషయము తెలియపరుచుచు పోలీస్ మంచిర్యాల గారికి రిపోర్టు చేయగా వారు విచారణ జరిపి తేది: 03-09-2023 రోజున అట్టి దస్తావేజు దొరకకుండా పోయినది అని సర్టిఫికేట్ ఇచ్చి ఉన్నారు. కావున ఇట్టి దస్తావేజు ఎవరికైనా దొరికిన, ఏదైనా అక్షేపణలు ఉన్నా, ఏవైనా క్లేమ్లు, చార్జీలు ఉన్న యెడల ఈ దిగువ అడ్రస్కు ప్రకటన తేదీ నుండి 7 రోజులలో అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియపరుచగలరు. లేని యెడల ఇట్టి దస్తావేజు నం: 983/2018 దొరకకుండా పోయినది అని నా క్లయింట్ భావించుకొనును

తేది: 28-11-2023 స్థలము: మంచిర్యాల

Sd/- **VODNALA SATYANARAYANA**
**PUDARI SRIKAR,** Advocates,
H.No.4-23,Opp: Laxmi theatre
Mancherial Cell: 9849652083